నమస్తే తెలంగాణ కథనానికి స్పందన

నందిమేడారంలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

నందిమేడారంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

ధర్మారం,నవంబర్18: నంది మేడారం రైతు వేదిక వద్ద ఎట్టకేలకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఈ గ్రామంలోని కేంద్రం వద్ద రైతులు వడ్లు పోసినా, ఇది వరకు ఉన్న కేంద్రం ఇన్‌చార్జీలను మార్చి తమ పార్టీకి చెందిన వారిని ఇన్‌చార్జీలుగా నియమించాలనే విషయంలో రాజకీయ జోక్యంతో ఇక్కడ కొనుగోలు కేంద్రం ప్రారంభం కాలేదు. దీంతో ఈ కేంద్రంలో రైతులు, ధాన్యం పరిస్థితి గురించి నమస్తే తెలంగాణలో 'వడ్లు ఇంకెప్పుడు కొంటరు? శీర్షిక కన కథనం ప్రచురితమైంది. జిల్లా ఉన్నతాధికారులు, ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పందించారు. ఆయన ఆదేశాల మేరకు సోమవారం ఏఎంసీ చైర్మన్ లావుడ్య రూప్లానాయక్, నంది మేడారం పీఏసీఎస్ చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా 'నమస్తే తెలంగాణ'కు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో సీఈవో రాసూరి మల్లేశం,ఏఎంసీ వైస్ చైర్మన్ అరిగె లింగయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామంతుల రాజమల్లయ్య, విండో డైరెక్టర్లు, ఏఎంసీ డైరెక్టర్లు , కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-3 పరీక్ష

పరీక్షా కేంద్రం వద్ద బందోబస్తున పర్యవేక్షిస్తున్న సీపీ శ్రీనివాస్

రెండో రోజు 4,514 మంది అభ్యర్థులు హాజరు

పెద్దపల్లి కమాన్/రామగిరి, నవంబర్ 18 : జిల్లాలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న గ్రూప్-3 పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ముగిసినట్లు కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. సుల్తానాబాద్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. జిల్లాలో మొత్తం 8,947 మంది అభ్యర్థులకు 18 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. సోమ వారం ఉదయం జరిగిన మూడో పేపర్‌కు 4,514 మంది పరీక్ష రాసినట్లు వివరించారు. మొదటి, రెండో పేపర్ కు 49 హాజరు శాతం నమోదు కాగా, మూడో పేపర్‌కు 50 హాజరు శాతం నమోదైంది.

పరీక్షా కేంద్రాలను సందర్శించిన సీపీ

ఫర్టిలైజర్‌సిటీ/జ్యోతినగర్, నవంబర్ 18: గ్రూప్-3 పరీక్షా కేంద్రాలను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ సందర్శించారు. ఎన్టీపీసీలోని సెయింట్ క్లేర్ స్కూల్, గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని పరీక్ష కేంద్రాలను సీపీ క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించారు. పరీక్ష అనంతరం ఎగ్జామ్ షీట్స్ స్ట్రాంగ్ రూమ్‌లకు తరలింపుపై పోలీసు అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. గ్రూప్ 3 ఎగ్జామ్ పోలీస్ నోడల్ ఆఫీసర్ అడిషనల్ అడ్మిన్ సీ రాజు, గోదావరిఖని ఏసీపీ ఎం రమేశ్, ఏఆర్ ఏసీపీ సుందర్‌రావు, రామగుండం సీఐ ప్రవీణ్‌కుమార్, గోదావరిఖని వన్ టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి, మహిళా ఠాణా సీఐ నరేశ్‌కుమార్ ఉన్నారు

విజయవంతం చేయాలి

జూలపల్లి, నవంబర్ 18 : జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో డిసెంబర్ 1న నిర్వహిస్తున్న 'హలో మాల-ఛలో హైదరాబాద్' మాలల సింహ గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రంలో సోమవారం కర పత్రాలు విడుదల చేశారు. హక్కుల సాధన కోసం ఐకమత్యంగా పోరాడాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్య, నాయకులు గంట శ్రీనివాస్, కాడె శంకరయ్య, తాళ్ల వెంకటేశం, మొగురం రమేశ్, ఎరుకల్ల యాదగిరి, కంకణాల జ్యోతిబసు, శంకర్ పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, నవంబర్18: ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదులు క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అర్జీదారులు, సంబంధిత అధికారులతో మాట్లాడుతూ కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. మరికొన్ని దరఖాస్తులను సంబంధిత అధికారులకు పంపించి సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రాచీన కళలను ప్రోత్సహించాలి

ఒగ్గు డోలు నృత్యం ప్రదర్శిస్తున్న కళాకారులు

పెద్దపల్లి రూరల్, నవంబర్ 18: ప్రాచీన కళలను ప్రోత్సహించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే సీహెచ్ విజయరమణారావు అన్నారు. రాఘవాపూర్‌కు చెందిన సీనియర్ ఒగ్గుడోలు కళాకారుల(శివ జానపద ఒగ్గు కథ అసోసియేషన్) ఆధ్వర్యంలో గత నెల 23న మంచిర్యాల జిల్లా వెంకట్రావుపేట, రాజంపేటలకు చెందిన దాదాపు 50 మంది కళాకారులకు శిక్షణ ఇప్పించారు. ఆదివారం రాత్రి రాఘవాపూర్‌లో ముగింపు సమావేశం నిర్వహించగా ఎమ్మెల్యే హాజరై కళాకారులను అభినందించారు. కార్యక్రమంలో ఆర్గనైజర్ కచ్చు అంజ య్య, జిల్లా అధ్యక్షుడు కుంట సదయ్య, మాజీ సర్పంచ్ ఆడెపు వెంకటేశం, మాజీ ఎంపీటీసీ తోట శ్రీనివాస్, పలువురు కళాకారులు పాల్గొన్నారు.

బోర్‌వెల్ ప్రారంభం

గ్రామశివారులో నివాసముంటున్న గుర్రా ల సంచార జాతి నివాస గృహాలకు మంచినీటి సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన బోర్‌వెల్ చేతిపంపును ఎమ్మెల్యే ప్రారంభించారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

పెద్దపల్లి సింగిల్ విండో ఆధ్వర్యంలో రాంపల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. చైర్మన్ మాదిరెడ్డి నర్సింహారెడ్డి, కన పర్తి ప్రభాకర్‌రావు, గనమనేని తిరుపతి రావు, సంపత్‌రావు పాల్గొన్నారు.

మూడు రోజుల మురిపమేనా?

పెద్దపల్లి మార్కెట్‌కు వచ్చిన పత్తి గరిష్ఠ ధర రూ. 6832

పెద్దపల్లి, నవంబర్18: పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్‌లో పత్తి ధర పెరగడమనేది మూడు రోజుల మురిపమైంది. క్వింటాలు పత్తికి గరిష్ఠ ధర ఈనెల 12, 13, 14న రూ. 7051, రూ. 7002, రూ. 7051 పలికింది. ఈ సిజన్‌లో 7వేలు దాటింది కూడా ఈ మూడు రోజులే. అత్యధిక రేటు రూ. 7051. మూడు రోజుల సెలవుల అనంతరం 18న సోమవారం రూ. 6832 మాత్రమే పలికింది. పత్తి ధర పెరుగుతుందని రైతును నమ్మించేందుకు ధర పెంచినట్లే పెంచి మళ్లీ తగ్గిస్తున్నారని రైతులు వాపోతున్నారు. అయి తే కనీస మద్దత ధర రూ. 7521 కాగా, సరాసరిగా రూ. 6500 లకు అమ్మిన క్వింటాలుకు వెయ్యి దాకా నష్టపోతున్నామని ఆవేదన చెందుతున్నారు. ధర తగ్గించ కుండా కనీస మద్దతు ధర వచ్చేలా అధికారులు చొరవ చూపాలని కోరుతున్నారు.

పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్‌లో సోమవారం క్వింటాలు పత్తికి గరిష్ఠ రేటు రూ. 6832 పలికింది. ఈనెల 14న పలికిన రేటుతో పోల్చితే రూ. 219 తగ్గింది. 285 మంది రైతులు తీసుకవచ్చిన 1123 క్వింటాళ్ల పత్తిని ఖరీదుదారులు కొనుగోలు చేశారు. గరిష్ఠంగా రూ. 6832, కనిష్ఠంగా 5958 పలికిందని మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి దేవరాజు పృథ్వీ రాజ్ వెల్లడించారు.

కంటి వైద్య శిబిరానికి స్పందన

పెద్దపల్లి, నవంబర్18: లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి శాతకర్ణి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ డాక్టర్ భాస్కర్ మాడేకర్ ఉదార నేత్ర వైద్యశాల రేకుర్తి వారి సౌజన్యంతో సోమవారం పెద్దపల్లి ప్రభుత్వ ఐటీఐ ప్రాంగణంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. శిబిరంలో 70 మందికి కంటి పరీక్షలు చేశారు. 43 మందికి ఆపరేషన్ అవసరం ఉన్నట్లు గుర్తించి వారిని ప్రత్యేక బస్సులో రేకుర్తి నేత్ర వైద్యశాలకు తరలించా మని నిర్వాహకులు తెలిపారు. రీజియన్ చైర్ పర్సన్ వేల్పూరి సంపత్ రావు, జోన్ చైర్ పర్సన్ రేకులపల్లి సుష్మ ,లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి శాతకర్ణి అధ్యక్షుడు గుంటి కుమార స్వామి, సెక్రటరీ మాదిరెడ్డి భాస్కర్ రెడ్డి, రేకుర్తి దవాఖా సిబ్బంది ప్రభాకర్ పాల్గొన్నారు.

సింహగర్జనకు తరలిరావాలి

పెద్దపల్లి టౌన్, నవంబర్18: డిసెంబర్ 1న హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో మధ్యాహ్నం 12గంటలకు నిర్వహించనున్న మాలల సింహ గర్జనకు వేలాదిగా తరలి వచ్చి విజయవంతం చేయాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కో-చైర్మన్ నల్లాల కనకరాజు కోరారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో సోమవారం సింహ గర్జన వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ఇక్కడ నాయకులు బద్దం డానియల్, కోదాటి రాజకొమురయ్య, మండిగ రాజనర్సు,బొల్లం లక్ష్మణ్, కొండి సంజీవ్, రమేశ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

జనగామలో వైద్య శిబిరం

కోల్‌సిటీ, నవంబర్ 18:నగరంలోని తొమ్మిదో డివిజన్ పరిధి జనగామలో యాదవ సంఘం ఆధ్వర్యంలో కరీంనగర్ మెడికవర్ హాస్పిటల్ సౌజన్యంతో సోమవారం మెగా వైద్య శిబిరం నిర్వహించారు. యాదవ సంఘం నాయకులు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. దాదాపు 150 మందికి బీపీ, షుగర్, ఈసీజీ, 2డీ ఏకో తదితర సూపర్ వైద్య పరీక్షలు చేశారు. డాక్టర్ దీక్షిత్ మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడారు. గుండె జబ్బులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో యాద వ సంఘం నాయకులు గుండెబోయిన భూమయ్య, ఎర్ర మల్లన్న, జనగామ శివ, తోకల రమేష్, జనగామ శివరాం, ఇరుగురాల శివ కుమార్, సదన్ కుమార్, అర్కుటి రాజయ్య, ఆస్పత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, హరీ శ్, యూనిస్ పాల్గొన్నారు.

నియామకాలు

కోల్‌సిటీ, నవంబర్ 18: తెలంగాణ ఉద్యమకారుల ఫోరంలో గోదావరిఖనికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులకు చోటు దక్కింది. ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా తోడేటి శంకర్ గౌడ్, మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శిగా అనుముల కళావతి, ఫోరం జిల్లా కార్యదర్శిగా బీఆర్‌ఎస్ 12వ డివిజన్ అధ్యక్షుడు బొడ్డు రవీందర్, నియోజక వర్గ కన్వీనర్‌గా పిడుగు కృష్ణ, కార్పొరేషన్ అధ్యక్షుడిగా జక్కుల తిరుపతిలను నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు.

విద్యార్థినికి ఆర్థిక సాయం

సుల్తానాబాద్ రూరల్,నవంబర్18: నీరుకుళ్లకు చెందిన కాదాసి హర్షితకు బహుజన ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 10 వేలు విద్యార్థిని హర్షితకు తన నివాసంలో సోమవారం అందజేశారు. సిద్దిపేటలోని సురభి మెడికల్ కళాశాల లో హర్షిత ఎంబీబీఎస్ చదువుతుంది. హర్షిత తల్లిదండ్రులు నిరుపేద కాడవంతో బహుజన ఏకలవ్య ఫౌండేషన్ దత్తత తీసు కుంది. ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు మల్లవరపు కీర్తిచంద్ర తండ్రి దాసు వర్ధంతి సందర్భంగా సంస్థ నిధి నుంచి రూ. 6 వేలు, గౌరవాధ్యక్షురాలు సుబ్బులు రూ. 4వేలు సాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోట గిరి విజేందర్ గౌడ్, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మానుపాటి రాజయ్య, ప్రధాన కార్యదర్శి మొగిళి శ్రీనివాస్, గ్రామస్తులు ర్యాకం చొక్కయ్య పటేల్, బిజిలి సమ్మయ్య, కాదాసి రాజు ఉన్నారు.

జయప్రదం చేయండి

పెద్దపల్లి టౌన్, నవంబర్18: ఈనెల 26న కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టనున్న దేశ వ్యాప్త నిరసనలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీ యూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు కోరారు. జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో సోమవారం కర పత్రాలు విడుదల చేశారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్, వివిధ సంఘాల బాధ్యులు బూడిద గణేశ్, తోకల రమేశ్, అశోక్, భీమన్న, సీపెల్లి రవీందర్ పాల్గొన్నారు.



అధికారులు లేక ఖాళీగా కనిపిస్తున్న కుర్చీలు

మండల పరిషత్‌లో సిబ్బంది కొరత

ముత్తారం, నవంబర్ 18: మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సరిపడా సిబ్బంది లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ప్రస్తుతం ఉన్న సిబ్బంది తమ విధులతో పాటు అదనపు బాధ్యతలు కూడా నిర్వహించడం తప్పడంలేదు. జూనియర్, సీనియర్ అసిస్టెంట్లు, టైపిస్టు, నలుగురు అటెండర్లు, ఈజీఎస్ లో ఏపీవో, ఈసీ, కంప్యూటర్ ఆపరేటర్, 8 మంది కార్యదర్శులు మొత్తం 18 మంది సిబ్బంది మాత్రమే ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇందులో కొంత సిబ్బంది వేరే ప్రాంతాలకు డిప్యూటే షన్‌పై వెళ్లారు. కార్యాలయంలో ముగ్గురు కంప్యూటర్ ఆపరేటర్లకు ఇద్దరు ఔట్ సోర్సింగ్ సిబ్బంది మాత్రమే ఉన్నారు. ఆ ఇద్దరే కార్యాలయంలో ఎంత ఒత్తిడి ఉన్నా విధులు నిర్వహించక తప్పడంలేదు. మండల కార్యాలయానికి ప్రతి రోజు పదుల సంఖ్యలో ప్రజాపాలన దరఖాస్తులు, భవన నిర్మాణాలకు అనుమతులు, ట్రేడ్ లైసెన్సు, వృద్ధుల పెన్షన్లు, గ్యాస్ కనెక్షన్లు ఇతర అంశాల సమస్యలపై రావడంతో సిబ్బంది లేక వారి రాక కోసం గంటల తరబడి కార్యాలయం వద్ద పడిగాపులు కాస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఇతర ప్రాంతాలకు డిప్యూటేషన్‌పై వెళ్లిన సిబ్బందిని తిరిగి మండలానికి తీసుకరావాలని, పూర్తి స్థాయిలో సిబ్బందిని నియమించాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై ఎంపీడీవో సురేశ్‌ను వివరణ కోరగా కార్యాలయంలో సిబ్బంది కొరత ఉన్నది వాస్తవమే అని ఈ సమస్యను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తామని, సమగ్ర సర్వేలో ప్రస్తుతం ఉన్న సిబ్బందితోనే నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.

తాళం తీసేది లేదు.. పరీక్షలు చేసేదీ లేదు..

ఈ ఫొటోలో కన్పిస్తున్నది పెద్దపల్లి ఏఎంసీలోని భూసార పరీక్ష కేంద్రం. దీని తాళం తీసేది లేదు. ఏనాడు భూసార పరీక్షలు దాఖలాలు లేవు. పేరుకు మాత్రం భూ సార పరీక్ష కేంద్రం. భూసార పరీక్షలు చేసే ఈ కేంద్రంలో గోనె సంచులు, ప్యాడీ క్లీనర్లు నిండి ఉన్నాయి. పంట దిగుబడి పెరగాలన్నా, ఎరువుల వాడకం తగ్గాలన్న భూసార పరీక్షలు తప్పని సరిగా చేయించుకోవాలి. భూమి సారం, పీహెచ్ విలువ, నీటి లభ్యత, ఖనిజ సమ్మేళనాలు, ఇతర లక్షణాలను గుర్తించడానికి భూ సార పరీక్షలు చేస్తుంటారు. పెద్దపల్లిలోని భూ సార పరీక్ష కేంద్రంలో టెస్టులు నిర్వహించకపోవడంతో కరీంనగర్‌కు వెళ్లాల్సివస్తుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. వెంటనే పెద్దపల్లి భూ సార పరీక్ష కేంద్రంలో పరీక్షలు చేసే విధంగా కలెక్టర్, సంబంధిత అధికారులు చొరువ చూపాలని రైతులు కోరుతున్నారు.

పెద్దపల్లి, నవంబర్18

జిల్లా ఎక్సైజ్ అధికారికి ఫిర్యాదు

ఫిర్యాదు చేస్తున్న బీజేపీ నాయకుడు

మంథని, నవంబర్18: మంథని పట్టణంలోని ఆర్‌ఆర్ వైన్స్ పై చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా ఎక్సైజ్ శాఖ సూపరిండెంట్ మహిపాల్ రెడ్డికి ఫిర్యాదు చేసినట్లు బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పోతరవేన క్రాంతి తెలిపారు. గత శుక్రవారం మంథని మున్సిపాలిటీలో గల ఆర్‌ఆర్ వైన్స్ లో జరుగుతున్నటువంటి నిర్లక్ష్యాలపై నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తు న్న యాజమాన్యం తీరుపై జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్‌కు వివరించినట్లు తెలిపారు.ఈ విషయంపై సమగ్ర విచారణ చేపట్టి షాప్ యాజమాన్యంపై రీతిలో చట్ట పరమైన చర్యలు తీసుకొని, ఆర్‌ఆర్ వైన్స్‌ను సీజ్ చేయాలని కోరారు.

అత్తింటి వద్ద కోడలి న్యాయపోరాటం

ఫర్టిలైజర్‌సిటీ, నవంబర్ 18: భర్త మరణానంతరం ఇద్దరు పిల్లలను తనకు కాకుండా చేసి రోడ్డుపాలు చేశారంటూ ఓ మహిళ అత్తింటి ఎదుట న్యాయపోరాటానికి దిగింది. గోదావరిఖని రమేశ్‌నగర్‌లోని అత్తింటి ఎదుట బైఠాయించింది. వివరాలిలా ఉన్నాయి. 20 ఏళ్ల క్రితం కర్నాటి సీతక్క కుమార్తె సుజాతతో సూర్యదేవర హరినాథ్‌కు వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలున్నారు. భర్త హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తుండడంతో కుటుంబంతో సహా అక్కడికి వెళ్లారు. అనారోగ్యం కారణంగా మూడేళ్ల క్రితం హరినాథ్ ఉద్యోగం వదిలి పెట్టి గోదావరిఖనికి వచ్చాడు. కొంత కాలం తర్వాత పిల్లలు కూడా గోదావరిఖనికి వచ్చి ఇక్కడే ఉంటున్నారు. ఏడాది క్రితం హరినాథ్ అనారోగ్యంతో చనిపోయాడు. భార్య సుజాత భర్త ఆస్తిని తనకు అప్పగించాలని కోర్టును ఆశ్రయించింది. సుజాత తన తల్లిదండ్రులతో కలిసి అత్తింటికి వచ్చి ఆందోళనకు దిగింది. కోర్టు ఉత్తర్వులు తనకు అనుకూలంగా వచ్చినా అత్తింటి వారు ఆస్తి ఇవ్వడం లేదని ఆరోపించింది. భర్త ఆస్తిలో వాటా ఇవ్వాలని, అలాగే తన ఇద్దరు పిల్లలను అప్పగించాలని అత్తంటి వారిని వేడుకుంది. దీంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. ఘటన స్థలానికి చేరుకున్న వన్‌టౌన్ పోలీసులు ఇరువర్గాలను ఠాణాకు తరలించి విచారిస్తున్నారు.

గనుల్లో రక్షణపై సమీక్షా సమావేశం

సమావేశంలో ఆర్జీ-1 జీఎం, అధికారులు

గోదావరిఖని, నవంబర్ 18: సింగరేణి ఆర్జీ-1 ఏరియా గనుల్లో భద్రతను మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆర్జీ-1 జీఎం కార్యాలయంలో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కార్పొరేట్ సేఫ్టీ జీఎం చింతల శ్రీనివాస్ హాజరయ్యారు. రక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. అంతకుముందు గనుల వారీగా తీసుకుంటున్న రక్షణ చర్యలపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్‌తో అధికారులు వివరించారు. ఇక్కడ ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్, ఎస్‌వోటు జీఎం గోపాల్‌సింగ్, ఏరియా ఇంజినీర్ దాసరి వెంకటేశ్వర్‌రావు, వర్క్‌షాప్ డీజీఎం జితేందర్‌సింగ్, సేఫ్టీ అధికారి సాయిప్రసాద్, ఓసీపీ 5 పీవో చంద్రశేఖర్, ఏజెంట్లు చిలుక శ్రీనివాస్, రమేశ్, సింటార్స్ ఇన్‌చార్జి విజయ్‌కుమార్, గనుల మేనేజర్లు, ఇంజినీర్లు, సేఫ్టీ అధికారులు ఉన్నారు.

విద్యార్థులకు అవగాహన

పెద్దపల్లి రూరల్, నవంబర్ 18: రాఘవాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చైల్డ హెల్ప్‌లైన్ 1098 ఆధ్వర్యంలో బాలికల రక్షణ, ఇతర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ కేస్ వర్కర్ కల్పన బాలల రక్షణ, బాలల సంరక్షణలపై 1098 అందిస్తున్న సేవలపై విద్యార్థులకు వివరించారు. హెచ్ఎం హన్మంతు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు సాయం

జూలపల్లి, నవంబర్ 18 : కుమ్మరికుంటలో నిరుపేద కుటుంబానికి చెందిన గంగ య్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. నందిమేడారం నుంచి దాదాపు సంవత్సరం క్రితం బతుకుదెరువు కోసం కుమ్మరికుంటకు వచ్చాడు. ఈ క్రమంలో గంగయ్య అంత్యక్రియలకు అంబేద్కర్ యు వజన సంఘం ఆధ్వర్యంలో ఆర్థికసాయం చేసి ఉదారతను చాటుకున్నారు. ఇక్కడ ఈర్ల స్వామి, కొంకటి అజయ్ పాల్గొన్నారు.

ఇంటింటి సర్వే పారదర్శకంగా నిర్వహించాలి

పెద్దపల్లి రూరల్, నవంబర్ 18: ఇంటింటికి ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు చేపడుతున్న సర్వే వివరాలను పక్కాగా పారదర్శకంగా చేపట్టాలని జడ్పీ సీఈవో నరేందర్, పెద్దపల్లి ఆర్డీవో బొద్దుల గంగయ్య అన్నారు. రాఘవాపూర్‌లో ఇంటింటి సర్వే వివరాలను సోమవారం వారు వేర్వేరుగా గ్రామాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి తూముల రవీందర్, పలువురు సిబ్బంది ఉన్నారు.

రామగిరి, నవంబర్ 18: సమగ్ర సర్వేలో కోడ్‌లలో తప్పులు దొర్లవద్దని ఎంపీడీవో బద్రి శైలజారాణి కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సర్వేకు సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించారు. కుల గణన, ఆర్థిక, రాజకీయ, ఇతర అంశాలపై సర్వే జరుగుతుందన్నారు. వివరాలు నమోదు సమయంలో కోడ్స్ సక్రమంగా వేయాలని సూచించారు. మ సమావేశంలో ఎంపీఓ దేవరకొండ ఉమేష్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనిత, నిర్మల, శారద, డిప్యూటీ తాసీల్దార్ మానస, ఏఓ శ్రీకాంత్, ఆర్ఐలు మహేశ్, నిహారిక, ఏపీఎం స్వరూపరాణి, ఏఎస్ఓ శైలజ, రాసపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

బిల్లులు చెల్లించండి..!

కమాన్‌పూర్, నవంబర్ 18: తాము సర్పంచ్‌లుగా కొనసాగిన కాలంలో రావాల్సిన బిల్లులు ఇప్పటికీ రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని త్వరితగతిన ప్రభుత్వం తమకు బిల్లులు చెల్లించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సిద్దిపల్లె, పెంచికల్‌పేట మాజీ సర్పంచ్‌లు తాటికొండ శంకర్, కొండ వెంకటేశ్ కోరారు. కమాన్‌పూర్ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే సర్పంచ్‌ల పదవికాలం పొడిగించి పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని ఎన్నికలకు ముందు ఇచ్చిన హమీని అమలు చేయలేకపోయిందన్నారు. పదవికాలం ఎలాగో పొడిగించలేదు, కనీసం పెండింగ్ బిల్లులైన త్వరగా చెల్లించాలని కోరారు. ఈ నెల 20న వేములవాడకు ముఖ్యమంత్రి వస్తున్న నేపథ్యంలో మా మాజీ సర్పంచ్‌లకు రావాల్సిన పెండింగ్ బిల్లులపై వినతి పత్రం అందజేయడం జరుగుతుందని తెలిపారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

మంథని రూరల్, నవంబర్18: మండలంలోని సిరిపురం పంచాయతీ పరిధిలో గల సుందిళ్ల బ్యారేజి ద్వారా అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని సరఫరా చేస్తున్న వాహనాన్ని పట్టుకున్న జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. ఈ మేరకు టాస్క్ పోర్స్ సీఐ రమేష్ బాబు మాట్లాడుతు..పక్కా సమాచారం మేరకు బోలెరో వాహనంలో పీడీఎస్ బియ్యం సరఫరా చేస్తున్నారన్న సమాచారం రావడంతో ఎస్ఐ రాజేశ్, సిబ్బంది మాటు వేసి బొలెరో వాహనాన్ని తనిఖీ చేయగా పీడీఎస్ బియ్యం ఉన్నటు గురించామన్నారు. దాదాపుగా 28 క్వింటాళ్ల వరకు పీడీఎస్ బియ్యం పట్టుకున్నట్లు వెల్లడించారు. బియ్యాన్ని సరఫరా చేస్తున్న గెల్ల కుమార్, గెల్ల మల్లయ్యలను సైతం అందులోకి తీసుకోగా పీడీఎస్ బియ్యం అమ్మిన మరో వ్యక్తి సందీప్ పరారైనట్లు తెలిపారు. పట్టుకున్న బియ్యం, వాహనాన్ని, వ్యక్తులను మంథని పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

ధర్మారం,నవంబర్18: మండలంలోని పలు బాధిత కుటుంబాలను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సోమవారం పరామర్శించారు. చామనపల్లికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు గంగాధర గంగయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. బాధిత కుటుంబాన్ని ఈశ్వర్ పరామర్శించారు. గంగయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళుర్పించారు. అంతకు ముందు పత్తిపాకలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ గూడూరి లక్ష్మణ్‌ను ఈశ్వర్ పరామర్శించారు. ఈశ్వర్ వెంట నంది మేడారం పీఏసీఎస్ చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి,డైరెక్టర్ బద్దం రవీందర్ రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్,నాయకులు పూస్కూరు జితేందర్‌రావు, మిట్ట తిరుపతి, ఆవుల శ్రీనివాస్, దేవి నళినీకాంత్, ఆవుల వేణు, గంధం నారాయణ ఉన్నారు.

IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE AT MANTHANI.
O.S.No. 51 of 2022
Between:
Marupaka Hemalatha ...Plaintiff
AND
Vydya Madan Mohan & Others ...Defendants.
To,
Vydya Madanmohan, S/o. Papaiah, 50 yrs, Occ: Agriculture, R/o Boinpet (Gollagudem), at Manthani village & Mandal Dist: Peddapalli. Defendant no.1
NOTICE
Whereas the above named Plaintiff have filed A suit for Declaration of Title & Perpetual Injunction and subsequent relief of rectification of entries in pahanees in respect of land in Sy.No. 1446, adm Ac. 0.18 gts situated at Manthani village shivar and Mandal, Dist: Peddapalli against the defendants
That the said case is posted on 19-11-2024 for your appearance at 10.30 A.M before the said court.
Therefore you are hereby directed to appear before the said court along with documents to claim your defense if any. Otherwise the matter will be decided ex-parte against you.
" By Order of the Court "
Sd/- KVLN Hari Babu & B. ANJANEYULU, Advocates
Manthani. Cell: 9014222255

రైలు దిగబోయి వృద్ధురాలు మృతి

ఓదెల, నవంబర్ 18: ఓదెల రైల్వే స్టేషన్‌లో రైలు దిగబోయిన ఓ వృద్ధురాలు ప్రమాదవశాత్తూ చనిపోయింది. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కనగర్తికి చెందిన అరికిల్ల నర్సమ్మ (60) ఓదెల రైల్వే స్టేషన్‌లో రైలు దిగుతుండగా ప్రమాదవశాత్తూ కింద పడి అక్కడికక్కడే చనిపోయింది. కళ్లెదుటే భార్య రైలు కింద పడి చనిపోవడంతో భర్త కన్నీరుమున్నీరుగా విలపించాడు.

కుటుంబ కలహాలతో..

పెద్దపల్లి టౌన్, నవంబర్18: పట్టణంలోని వందన హోటల్ సమీపంలోని తన సొంత ఇంట్లో సూరపనేని ప్రసాద్‌రెడ్డి(52) అనే వ్యక్తి ఆర్థిక ఇబ్బందులు, అక్కాచెల్లెళ్లతో తరచూ గొడవలు జరుగుతుండడంతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. ప్రసాద్‌రెడ్డి కొంతకాలంగా హైదరాబాద్‌లో ఉంటున్నాడు. అక్కడే మొబైల్ షాపు నడిపిస్తుండగా నష్టం రావడంతో మూసివేసి కిరాణ దుకాణం నిర్వహిస్తున్నాడు. సోమవారం హైదరాబాద్ నుంచి పెద్దపల్లికి స్కూటీపై వచ్చి అక్కాచెల్లెళ్లతో గొడవపడ్డాడు. అనంతరం ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఆత్మహత్యకు గల కారణాలు విచారణ జరుపుతున్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

అభివృద్ధి - సంక్షేమమే ధ్యేయం

కమాన్‌పూర్, నవంబర్ 18: అభివృద్ధి – సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్నదని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. కమాన్‌పూర్‌లోని కాంగ్రెస్ కార్యాలయంలో, అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ రెండు వర్గాల నాయకులు వేర్వేరుగా సమావేశాలు నిర్వహించారు. కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హమీల్లో ఇప్పటికే కొన్నింటిని అమలు చేసినట్లు తెలిపారు. అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు, శ్రీనుబాబులపై ఆరోపణలు చేసిన చల్లా నారాయణ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని స్థానిక ఠాణాలో ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వైనాల రాజు, మల్యాల తిరుపతి, ఇనగంటి భాస్కర్‌రావు, మాజీ ఎంపీపీ కోలేటి మారుతి, జిల్లా కార్యదర్శి సయ్యద్ సయీద్ అన్వర్, చొప్పరి శేఖర్, రంగు సత్యానారాయణ, శెవ్వ శంకరయ్య, ఎండి ఇంతియాజ్, గడప కృష్ణమూర్తి, పిల్లి శేఖర్, దాసరి గట్టయ్య, బాధ్రపు శంకర్, కొంతం శ్రీనివాస్, భూంపెల్లి రాజయ్య, తొగరి అశోక్ పాల్గొన్నారు.